# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

## తెలంగాణ రౌండప్

గురువారం 20 ఫిబ్రవరి 2025 పేజీలు 8


## ఉప్పల్ లో డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీలు.. రూ. 6 లక్షల మెడిసిన్స్ సీజ్..





హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ లోని ఉప్పల్ లో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బుధవారం ( ఫిబ్రవరి 19, 2025 ) చేపట్టిన ఈ తనిఖీల్లో భారీగా మెడిసిన్స్ ను సీజ్ చేశారు అధికారులు. ఉప్పల్

- మిగతా 3లో...

## త్వరలోనే భూభారతి చట్టాన్ని అమల్లోకి తెస్తాం

- ప్రతి సమస్యకూ అందులో పరిష్కారం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్: వీలైనంత త్వరగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో భూభారతి చట్టం అమలు, విధివిధానాల రూపకల్పనపై నిర్వహిస్తున్న సదస్సులో రెండో రోజు బుధవారం మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..చిన్న పొరపాట్లకూ ఆస్కారం ఇవ్వకుండా పకడ్బందీగా భూభారతి చట్టం రూపొందించామని

-3 లో

దుండిగల్ సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమిలో బోర్డు పెట్టిన, రెవెన్యూ అధికారులు..




# ప్రభుత్వ భూమి ఆక్రమణపై... ఫిర్యాదు చేస్తే బెదిరింపులా..?

### ఆకుల సతీష్ ఫిర్యాదుతో దుండిగల్ సర్వే నెంబర్ 454 ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు..

ఓవైపు సర్వే నెంబర్ 453, 454, ప్రభుత్వ అసైన్డ్ భూములను రెజ్యూమ్ చేసుకున్న రెవెన్యూ యంత్రాంగం..! పలు ప్రభుత్వ శాఖలు భూ కేటాయింపుపై పంపించిన ప్రతిపాదనల దృష్ట్యా..! ఇప్పటికే కొందరికి కేటాయించినట్లు రెవెన్యూ ఉన్నతాధికారులు చెబుతున్నారు.. ఈ నేపథ్యంలో సంబంధిత ప్రభుత్వ భూముల్లో కొందరు, 100 సంవత్సరాల లీజుపేరుతో..! శాశ్వతంగా కొనుగోలు చేసి, ఆక్రమించి గెస్ట్‌హౌస్ నిర్మాణం, మరోకరు మామిడి తోటతో అనుభవిస్తున్నారు.. మరికొందరు ఇటుక బట్టీలకు అద్దెకు ఇచ్చి లక్షల వ్యాపారం చేస్తున్నట్లు, కళ్ళముందు సాక్షాత్కరిస్తున్నది తెలిసిందే.. మరోవైపు ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం విఫలమైందని ప్రస్తుత కబ్జాలే నిదర్శనం.. దుండిగల్ తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రభుత్వ భూమి కబ్జాలను కాపాడలేక కొంత..! కబ్జాదారులు అధికారులు కమిట్‌మెంట్‌లతో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా నిర్మిస్తున్నారు.. ఒకప్పుడు తెలంగాణ ఏర్పాటుకోసం నియమించిన శ్రీకృష్ణ కమిటీ ఏ మేరకు ఉపయోగపడిందో కానీ..! అందులో 8వ చాప్టర్, మేనేజ్ మెంట్ వ్యవస్థలో పలు అంశాలు, ప్రతి కబ్జాలోనూ ఇప్పటికీ భాగా ఉపయోగ పడుతున్నాయని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 19

-2లో

- దుండిగల్ గండిమైసమ్మ మండలం దుండిగల్ గ్రామ శివారు సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమి..
- ఓ వ్యక్తి అసైన్డ్ భూమిని కొనుగోలు చేసి అక్రమంగా గెస్ట్‌హౌస్ నిర్మాణంపై ఆకుల సతీష్ ఫిర్యాదు..
- సంబధిత గెస్ట్‌హౌస్ దారులు ఆకుల సతీష్‌ను బెదిరించినట్లు సోషల్ మీడియాలో వైరల్..
- దీంతో బెదిరింపుల కాల్ రికార్డ్‌ను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి మరోసారి ఫిర్యాదు..
- స్పందించిన సంబంధిత రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు..




ఆక్రమణలో ఉన్న గెస్ట్‌హౌస్..

## కాషాయ బుక్‌లో అవినీతి అధికారుల పేర్లు

### తప్పు చేసే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు శిక్ష తప్పదు: ఈటల



హైదరాబాద్ పెన్ పవర్: 'రాజకీయ నాయకుల ప్రోద్బలం తో అధికారం అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పేర్లు కాషాయ బుక్‌లో రాస్తున్నాం. ఉన్నతాధికారులు చెప్పారని అధికార దుర్వినియోగానికి పాల్పడే వారికి శిక్ష తప్పదు' అని భాజపా నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్– ఖమ్మం– నల్గొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కోసం వరంగల్‌కు

-3 లో

## పెద్దగట్టులో భక్తిశ్రద్ధలతో నెలవారం



హైదరాబాద్ పెన్ పవర్: సూర్యాపేట జిల్లా పెద్దగట్టు లింగమంతులస్వామి జాతరలో భాగంగా నాలుగో రోజైన బుధవారం నెలవారాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఐదు రోజులపాటు జరిగే జాతరలో యాదవులు తమ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి నెలవారం తంతును ముగించారు. ఈ సందర్భంగా యాదవ భక్తులు హక్కుదార్లుగా ఉన్న మెంతబోయిన, మున్న వంశస్థులు బోనం వండి తమ ఆచారం ప్రకారం లింగమంతులస్వామికి ప్రసాదం సమర్పించి, చౌడమ్మ దేవతకు(యాటపోతును బలిచ్చి) మొక్కును చెల్లించారు. అనంతరం దేవరపెట్టెను గట్టుపై నుంచి తిరిగి కేసారానికి తరలించారు.

**రూ. 70 కోట్లతో ఘాట్‌రోడ్డు: మంత్రి కోమటిరెడ్డి**

పెద్దగట్టుకు రూ. 70 కోట్ల వరకు నిధులు మంజూరు చేయించి ఘాట్‌రోడ్డు నిర్మాణం చేపడతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పేర్కొన్నారు. పెద్దగట్టును ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, బత్తుల లక్ష్మారెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డితో కలిసి బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణపై...
# ఫిర్యాదు చేస్తే బెదిరింపులా..?

దుండిగల్ సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమిలో బోర్డు పెట్టిన, రెవెన్యూ అధికారులు..




## ఆకుల సతీష్ ఫిర్యాదుతో దుండిగల్ సర్వే నెంబర్ 454 ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు..

ఓవైపు సర్వే నెంబర్ 453, 454, ప్రభుత్వ అసైన్డ్ భూములను రెజ్యూమ్ చేసుకున్న రెవెన్యూ యంత్రాంగం..! పలు ప్రభుత్వ శాఖలు భూ కేటాయింపుపై పంపించిన ప్రతిపాదనల దృష్ట్యా..! ఇప్పటికే కొందరికి కేటాయించినట్లు రెవెన్యూ ఉన్నతాధికారులు చెబుతున్నారు.. ఈ నేపథ్యంలో సంబంధిత ప్రభుత్వ భూముల్లో కొందరు, 100 సంవత్సరాల లీజుపేరుతో..! శాశ్వతంగా కొనుగోలు చేసి, ఆక్రమించి గెస్ట్‌హౌస్ నిర్మాణం, మరోకరు మామిడి తోటతో అనుభవిస్తున్నారు.. మరికొందరు ఇటుక బట్టీలకు అద్దెకు ఇచ్చి లక్షల వ్యాపారం చేస్తున్నట్లు, కళ్ళముందు సాక్షాత్కరిస్తున్నది తెలిసిందే.. మరోవైపు ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం విఫలమైందని ప్రస్తుత కబ్జాలే నిదర్శనం.. దుండిగల్ తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రభుత్వ భూమి కబ్జాలను కాపాడలేక కొంత..! కబ్జాదారులు అధికారులు కమిట్‌మెంట్‌లతో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా నిర్మిస్తున్నారు.. ఒకప్పుడు తెలంగాణ ఏర్పాటుకోసం నియమించిన శ్రీకృష్ణ కమిటీ ఏ మేరకు ఉపయోగపడిందో కానీ..! అందులో 8వ చాప్టర్, మేనేజ్ మెంట్ వ్యవస్థలో పలు అంశాలు, ప్రతి కబ్జాలోనూ ఇప్పటికీ భాగా ఉపయోగ పడుతున్నాయని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. **మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 19**

- దుండిగల్ గండిమైసమ్మ మండలం దుండిగల్ గ్రామ శివారు సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమి..
- ఓ వ్యక్తి అసైన్డ్ భూమిని కొనుగోలు చేసి అక్రమంగా గెస్ట్‌హౌస్ నిర్మాణంపై ఆకుల సతీష్ ఫిర్యాదు..
- సంభదిత గెస్ట్‌హౌస్ దారులు ఆకుల సతీష్‌ను బెదిరించినట్లు సోషల్ మీడియాలో వైరల్..
- దీంతో బెదిరింపుల కాల్ రికార్డ్‌ను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి మరోసారి ఫిర్యాదు..
- స్పందించిన సంబంధిత రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు..




ఆక్రమణలో ఉన్న గెస్ట్‌హౌస్..


పెన్ పవర్ తెలంగాణ రౌండప్
రూ.100 కోట్లు విలువైన..!! ప్రభుత్వ భూమిలో గెస్ట్‌హౌస్‌లు..!!


2 తెలంగాణ రౌండప్ పెన్ పవర్
రూ.100 కోట్లు విలువైన..!! ప్రభుత్వ భూమిలో గెస్ట్‌హౌస్‌లు..!!

## ఫిర్యాదు దారునిపై.. ఫోన్‌లో బెదిరింపులు.. సోషల్ మీడియాలో వైరల్..

ప్రభుత్వ భూమి ఆక్రమణపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినందుకు, తనపై బెదిరింపులకు పాల్పడ్డారని ఆకుల సతీష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. అదే విషయం సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే.. అసలేం జరిగింది క్లుప్తంగా వివరాల్లోకి వెళ్ళితే... దుండిగల్ గ్రామ శివారు సర్వే నెంబర్ 453, 454, ప్రభుత్వ అసైన్డ్ భూమిలో రూ.100 కోట్లు విలువైన స్థలంలో ఓ రాజకీయ పార్టీ నేత గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపట్టి అనుభవిస్తున్నాడని.. గతేడాది 2024 అక్టోబర్ 21న ఆకుల సతీష్ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణితో పాటు మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్‌కి ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు.. కానీ అధికారుల చర్యల జాప్యం బెదిరింపుల వరకు వచ్చినట్లు తెలుస్తోంది.. దీంతో మూడు రోజుల క్రితం గెస్ట్‌హౌస్ దారులు ఆకుల సతీష్‌ను దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.. మరోవైపు సతీష్ బెదిరింపు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళగా..! బుధవారం దుండిగల్ ఆర్ఐ రవికుమార్ ఆద్వర్యంలో విఆర్ఏ ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.. ఈ విషయాన్ని ఆకుల సతీష్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.. ఇప్పటికైనా అసలు కబ్జాదారులు ఎవరో ప్రజల గ్రహించాలని ఆకుల సతీష్ పేర్కొన్నారు..

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం దుండిగల్ సర్వే నెంబర్ 453, 454, దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 సబ్ డివిజన్‌లు.. సర్వే నెంబర్ 156, 157, 119 ప్రభుత్వ భూములు అత్యంత విలువైనవి కానీ.. జిల్లా రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమో.. లేక స్థానిక రెవెన్యూ అధికారుల అలసత్వమో కానీ.. యధావిధిగా కబ్జాల పరంపర కొనసాగుతూనే ఉంది.. ఉన్నతాధికారుల వరకు వాటాలు పంపిస్తారో ఏమో కానీ..? పెద్దగా పట్టించు కోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.. మరోవైపు ఫిర్యాదుల పోరు పడలేక అన్నట్లు మొక్కుబడిగా పాక్షిక చర్యలతో మమా అనిపించడం, మరుసటి రోజే కబ్జాదారులు మళ్ళీ నిర్మించడం పరిపాటిగా మారింది. ఒక్క విషయం గమనిస్తే అర్ధమవుతుంది.. ఒకసారి కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు కూల్చివేతలు, హెచ్చరిక బోర్డులు పెట్టినప్పటికీ..! శాశ్వతంగా స్వాధీన పరచుకున్న దాఖలాలు ఉన్నాయా..? ఉంటే ఎక్కడో చెప్పవచ్చు.. ప్రజలను నమ్మించే విధంగా తాత్కాలిక ఉపశమనం కోసమే ఈ రెవెన్యూ కూల్చివేతల డ్రామా అంటూ ఆరోపించేవారు లేకపోలేదు..

# త్వరలోనే భూభారతి చట్టాన్ని అమల్లోకి తెస్తాం

- మొదటి పేజి తరువాయి

తెలిపారు. 'రాష్ట్రవ్యాప్తంగా భూములకు సంబంధించి పలు సమస్యలు ఉన్నాయి. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల వాటికి సరైన పరిష్కారం లభించలేదు. ధరణి పోర్టల్ వల్ల సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. రైతులు తమ భూములను కోల్పోవాల్సి వచ్చింది. తొందరపాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టుపట్టించారు. సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేశారు. ఈ పరిస్థితికి పరిష్కారంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. కొత్త చట్టంతో రైతుల భూములకు భద్రత కల్పిస్తాం. భూరికార్డులను కచ్చితంగా పరిరక్షిస్తాం. సామాన్యులకు రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెస్తాం. రైతు భూమికి సంబంధించి ఏ కష్టం వచ్చినా రెవెన్యూ కార్యాలయాల్లో పరిష్కారం లభించేలా విధివిధానాలను రూపొందిస్తాం' అని మంత్రి పేర్కొన్నారు. సదస్సులో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, భూచట్టాల నిపుణుడు సునీల్, సీఎంఆర్‌వో ప్రాజెక్టు డైరక్టర్ మకరంద్, సీసీఎల్‌ఏ కార్యదర్శి లచ్చిరెడ్డి, పలు జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కరించేలా నిబంధనలు: భూచట్టాల నిపుణుడు సునీల్

కొత్త చట్టంలో క్షేత్రస్థాయి పరిస్థితులు, సమస్యలు తీర్చేలా నిబంధనలు ఉండాలని భూచట్టాల నిపుణుడు సునీల్ అధికారులకు సూచించారు. సదస్సులో భాగంగా క్షేత్రస్థాయిలో చట్టాన్ని అమలుచేసే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్ల నుంచి ఆయన అభిప్రాయాలు, సలహాలను స్వీకరించారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణ సందర్భంగా అప్పటికే రిజిస్ట్రేషన్ పూర్తయిన భూముల విషయంలో ఏం చేయాలి? అప్పీళ్లు ఏ దశలో, ఎవరు పరిష్కరించాలి? నిర్దిష్ట గడువు ఎంత ఉంటే బాగుంటుంది? గ్రామ భూఖాతాల్లో ఎలాంటి వివరాలు ఉండాలి? అనే అంశాలను విధివిధానాల రూపకల్పనలో పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

**'కేసీఆర్‌వి పగటి కలలు'**

అధికారంలోకి మళ్లీ వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ ఒక సీజనల్ రాజకీయ నాయకుడని, గత 14 నెలలుగా అజ్ఞాతంలో ఉన్న ఆయనకు రాష్ట్ర అభివృద్ధి ఎలా కనబడుతుందని మంత్రి బుధవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. "అధికారం కోల్పోగానే ప్రజలను మరిచి ఫాంహౌస్‌కు పరిమితమైన కేసీఆర్‌కి ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారు. మేడిగడ్డ కుంగినప్పుడు గాని.. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు గాని ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదు. కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మాజీ ప్రధాని మన్మోహన్ మృతిపై సంతాప తీర్మానం వంటి వాటిపై శాసనసభలో జరిగిన చర్చలకు హాజరు కాలేదు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సి ఉండగా.. ప్రజలకు తాను జవాబుదారీ కానట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారు. అసెంబ్లీకి వస్తే ఆయన పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారో, మేం ఎలా అభివృద్ధి చేస్తున్నామో వివరిస్తాం. కాంగ్రెస్ భవిష్యత్తు గురించి కాకుండా ముందుగా కేసీఆర్ తన, భారాస భవిష్యత్తు గురించి ఆలోచిస్తే బాగుంటుంది. కేసీఆర్ భవిష్యత్తుపై గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. గత భారాస పాలనలో విపరీతమైన అప్పులు చేసి తెలంగాణ ప్రజల నెత్తిన వడ్డీల భారం మోపారు. కేసీఆర్ చేసిన అప్పులకు ఆయనను తెలంగాణ సమాజం ఎన్నటికీ క్షమించదు. 'మీరు వద్దు.. మీ పాలన వద్దు' అని తెలంగాణ ప్రజలు వదిలించుకున్నా... వదిలేది లేదన్నట్లుగా కేసీఆర్ వ్యవహారం ఉంది" అని పొంగులేటి విమర్శించారు.

# మత సామర్యం అంటే ఇదే : శివాలయంలో శివ భక్తులకు.. ముస్లిం సోదరుడి అన్నప్రసాదం




హైదరాబాద్ పెన్ పవర్:మతాలు, కులాలు అంటూ రాజకీయ మాటల యుద్ధాలు రోజూ చూస్తేనే ఉన్నాం.. జనాన్ని కులాలుగా, మతాలుగా చీల్చి ఓట్ల రాజకీయాలు చేసే పార్టీలనూ చూస్తూనే ఉన్నాం.. జనం అంతా అలా ఉన్నారా అంటే అస్సలు లేరు.. మనిషి మనిషిగా.. దేవుళ్లు అంతా ఒక్కటే అన్న భావనతోనూ ఉన్నారు. మతాలు వేరయినా దేవుడు ఒక్కడే.. పూజించే విధానం వేరైనా ప్రార్థన ఒక్కటే.. ఎవరు తిన్నా ఆ అన్నమే.. ఎవరు తాగినా ఆ నీళ్లే.. మంచి మనసు ఉండాలి కానీ.. స్వీకరించే మనస్సులు చాలా ఉన్నాయని నిరూపించిన ఘటన ఇది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంధ్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో జరిగిన ఈ విశేషం.. ఇప్పుడు అందరి మన్ననలు పొందుతుంది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని.. ఆత్మకూరు పట్టణంలో 150 మంది శివ మాల ధరించారు. ఈ 150 మంది శివ మాల భక్తులకు.. పట్టణంలోని ముస్లిం సోదరుడు నబి రసూల్ అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. శివాలయంలోనే భక్తులకు అన్న ప్రసాదం అందించిన గొప్ప మనస్సు చాటుకున్నారు. ముస్లిం సోదరుడు నబి రసూల్ ఇచ్చిన అన్న ప్రసాదాన్ని.. ఆ శివుడి సాక్షిగా స్వీకరించారు శివ భక్తులు. ముస్లిం వ్యక్తి నబి రసూల్ శివ భక్తుల కోసం స్వయంగా ఆహారాన్ని తయారు చేశారు. ఎంతో నిష్ఠగా దగ్గరుండి అన్ని తయారు చేయించారు. ఈ సందర్భంగా నబి రసూల్ మాట్లాడుతూ.. ఎవరి భక్తి వాళ్లకు గొప్పగా ఉంటుంది.. దేవుడు అందరికీ వివిధ రూపాల్లో దర్శనం ఇస్తారని.. ఎవరి నమ్మకం వాళ్లది అని చెప్పుకొచ్చారు. హిందూ ముస్లింలు అనే బేధం మనం ధరించే వేషానికే తప్ప.. మనసుకు కాదని.. అందరం ఒక్కటే.. అందరి దేవుడు ఒక్కడే నని.. శివ దీక్ష చేస్తున్న స్వాములకు సేవ చేయడం సంతృప్తిని ఇచ్చిందని చెప్పుకొచ్చారు నబి రసూల్.

కుల మతాలకు అతీతంగా స్వాములకు భోజనం ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటిన ముస్లిం సోదరులను ఆశీర్వదించారు శివ స్వాములు. పట్టణంలో ఇలాంటి మంచి వాతావరణం ఎల్లప్పుడూ.. ఎప్పుడూ ఉండాలంటూ ఆత్మకూర పట్టణ ప్రజలు చర్చించుకోవటం విశేషం.

## ఉప్పల్ లో డ్రగ్ కంట్రోల్ అధికారుల తనిఖీలు.. రూ. 6 లక్షల మెడిసిన్స్ సీజ్..

- మొదటి పేజి తరువాయి

లోని లక్ష్మీనారాయణ నగర్ కాలనిలో తనిఖీలు చేపట్టిన అధికారులు అక్రమంగా నిర్వహిస్తున్న గోడౌన్ ను గుర్తించారు. డ్రగ్ లైసెన్స్ లేకుండా గోడౌన్ నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు రూ. 6 లక్షల 70 వేలు విలువచేసే 6 రకాల యాంటీబయాటిక్స్ ను, ఇతర మెడిసిన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. గోడౌన్ నిర్వాహకుడు అద్దంకి వెంకటే సురేష్ బాబును అదుపులోకి తీసుకున్నారు అధికారులు.

## కాషాయ బుక్‌లో అవినీతి అధికారుల పేర్లు

- మొదటి పేజి తరువాయి

వచ్చిన ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొదట కులగణన ప్రక్రియ ముగిసిందని చెప్పి.. మరోసారి సర్వే చేపట్టడంతోనే రేవంత్ సర్కారు పొరపాటు చేసినట్లు రుజువవుతోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారికంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా.. కాంగ్రెస్ పార్టీ నుంచి 42 శాతం సీట్లు ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేసే అవకాశం లేదని చెప్పారు. తెలంగాణలో లంబాడాలు ఎస్టీలుగా ఉంటే కర్ణాటకలో ఎస్సీలుగా.. మహారాష్ట్రలో బీసీలుగా ఉన్నారన్నారు. ముదిరాజ్‌లు, రజకులు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా ఉన్నారని అందుకే జాతీయ స్థాయిలో కులగణన సాధ్యం కాదని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో భాజపా వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, వరంగల్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, మాజీ ఎంపీ డా.సీతారాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్ పోర్ట్ ఆఫీసులో కేసీఆర్




హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం ఉదయం పాస్ పోర్ట్ ఆఫీసుకు వెళ్లారు. తన డిప్లొమాటిక్ పాస్ పోర్టును అధికారులకు అందజేసి సాధారణ పాస్ పోర్ట్ ను రెన్యూవల్ చేయించుకున్నారు. ఆయన మనవడు, మాజీ మంత్రి కేటీఆర్ కుమారుడు హిమాన్షు అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నారు. వచ్చే నెలలో కేసీఆర్ అమెరికా వెళ్లి మనవడి దగ్గర కొన్నాళ్లు గడుపుతారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే తన పాస్ పోర్ట్ మార్చుకున్నారని సమాచారం. ఉదయం ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ చేరుకున్న కేసీఆర్... సికింద్రాబాద్ లోని పాస్ పోర్ట్ ఆఫీసుకు వెళ్లారు.పాస్ పోర్ట్ రెన్యూవల్ తర్వాత అక్కడి నుంచి నందినగర్ లోని తన నివాసానికి చేరుకున్నారు. స్వల్ప విశ్రాంతి తర్వాత తెలంగాణ భవన్ కు చేరుకున్నారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. దాదాపు 7 నెలల విరామం తర్వాత కేసీఆర్ తెలంగాణ భవన్ కు రావడం విశేషం. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు, పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది. పార్టీ సీనియర్ నేతలతో సమావేశం సందర్భంగా ప్లీనరీ నిర్వహణ, పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలపై కీలక నిర్ణయం తీసుకుంటారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# 2024-25 ఆర్థిక సంవత్సరానికి.. మూడవ త్రైమాసిక సమావేశం..

## మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్,డిసిసి చైర్మన్ విజయేందర్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం..






- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఆర్థిక సంవత్సరం ముగింపులో వార్శిక రుణ ప్రణాళిక..
- సంక్షేమ శాఖల ద్వారా విద్యా, గృహారుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశం..
- 2025-26 పిఎల్‌పిని బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభం..
- మార్కెటింగ్ కోసం రూ.469.66 కోట్లు, వ్యవసాయం అనుబంధ కార్యకలాపాల టర్మ్‌లోన్ రూ.893.53 కోట్లు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 19:**

ఈ ఆర్థిక సంవత్సర ముగింపులోగా విద్యా, గృహారుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు, డిసిసి చైర్మన్ విజయేందర్ రెడ్డి అన్నారు.. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన డిసిసి, డిఎల్ ఆర్సి సమావేశానికి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మూడవ త్రైమాసిక సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా ఆర్థిక సంవత్సర ముగింపులోగా విద్యా, గృహారుణాల లక్ష్యాలను




పూర్తి చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వార్షిక ఋణ ప్రణాళిక (కింద బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఎజెండా అంశాలు మొదలైనవాటిని సమీక్షించారు.. రాబోవు 2025-26 సంవత్సరానికి నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కరదీపికను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆవిష్కరించారు.. నాబార్డ్ ప్రతి జిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (పిఎల్‌పి)ని సిద్ధం చేస్తుంది. ప్రాధాన్యతా విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక, ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుంది. దీన్ని ఆధారంగా చేసుకుని, జిల్లాలోని లీడ్ బ్యాంక్, జిల్లాలోని వివిధ బ్యాంకుల ద్వారా అమలు చేయడానికి వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్ (ఎసిపి)ని సిద్ధం చేస్తుంది..

### ప్రాధాన్యత పరంగా పలు కార్యకలాపాలకు అంచనా రుణాలు..

మేడ్చల్‌కు సంబంధించిన 2025-26 పిఎల్‌పిని బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు..
పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కోసం రూ469.66 కోట్లు,..! వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల కోసం టర్మ్ లోన్ రూ.893.53 కోట్లు..! వ్యవసాయం మౌలిక సదుపాయాలు కోసం రూ.246.31 కోట్లు.. అనుబంధ కార్యకలాపాల కోసం రూ.1383.58 కోట్లు, సూక్ష్మ చిన్న, మధ్యతరహా సంస్థలు (ఎంఎస్ఎంఈ) కోసం రూ23042.33 కోట్లు.. ఇతర ప్రాధాన్యత రంగాల రుణాలు విద్య హౌసింగ్ సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెన్యూవబుల్ ఎనర్జీ మొదలైనవి కోసం రూ.2121.73 కోట్లు..! సహా జిల్లా మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ.28157.15 కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసింది.. అదనపు కలెక్టర్‌తో పాటు అఖిల్ పున్నా డిడిఎం నాబార్డ్ శివప్రసాద్ ఎల్డిఎం, ఆర్బిఐ ఎజిఎం లక్ష్మీ శ్రావ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు,హౌ బ్యాంక్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.. జిల్లాలో అన్ని బ్యాంకులు చురుకుగా రుణాలిచ్చి 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని డిసిసి చైర్మన్ సూచించారు..





# అటవీప్రాంత వాసులకు.. అంకిత భావంతో వైద్య సేవలు అందించాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్..

- మహాశివరాత్రి పర్వదినం, సరస్వతి నది పుష్కరాల సందర్భంగా డిఎంహెచ్ఓ సమీక్షా సమావేశం..
- కాళేశ్వరం వచ్చే భక్తులకు అత్యవసర సేవలు అందించడంలో సంయమనం పాటించాలి..
- జాతరలు, పుష్కరాల్లో భక్తులకు విస్తృతంగా సేవలు అందించాలని డిఎంహెచ్ఓ ఆదేశం..
- ఉద్యోగులు అందరూ సమయపాలన పాటించాలని సూచించారు..
- గూగుల్ టైమ్ ఫోటోలు చిత్రీకరించి అందరూ గ్రూపులో పెట్టాలన్నారు..



### డయాబెటిక్, హైపర్ టెన్షన్, కేసులకు క్రమం తప్పకుండా మందులు..

ఐఎమ్ఆర్,ఎంఎంఆర్ రేటును తగ్గించాలని

చిన్నపిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాలు 100 శాతం ఉండాలని తెలియజేశారు.. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని క్షయ వ్యాధిని నమోదు చేయడంలో వెనకబడి ఉన్నామన్నారు.. ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు..

ఎన్సిడి, డయాబెటిక్, హైపర్ టెన్షన్, కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా మందులు అందించాలని సూచించారు.. పాలిటివ్ కేర్ పేషెంట్ వద్దకు వెళ్లి ఏ విధముగా సర్వీస్ ఇస్తున్నారో అడిగి తెలుసుకున్నారు..104, 108, సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు..

**జయశంకర్ భూపాలపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి 19:** వెనుకబడిన అటవీ జిల్లాలోని దళిత గిరిజనులు, పేద ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, మహాశివరాత్రి, సరస్వతి నది పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వచ్చే భక్తులకు విస్తృతంగా అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అదేశించారు. బుధవారం ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, గూగుల్ టైమ్ పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులో పెట్టాలని సూచించారు.. ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు

ఆసుపత్రులకు వచ్చి రోగులకు సరియైన చికిత్స అందించి నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు.. గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్‌లో నమోదు చేసుకొని, వారికి అన్ని విధాల సేవలు అందించి, ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీకి వచ్చేటట్లు, ఆధునిక వైద్య పరికరాలపై అవగాహన కల్పించాలని సూచించారు.. వీలైనంత వరకు వారికి సాధారణ కానుపు జరిగేటట్లు చూడాలన్నారు..

### శివరాత్రి జాతర- సరస్వతి పుష్కరాలు మెడికల్ క్యాంపులు..

త్వరలో రాబోతున్న మహాశివరాత్రి జాతర..! మే నెలలో 12 రోజులపాటు జరగనున్న సరస్వతి పుష్కరాలకు మెడికల్ క్యాంపుల ప్లాన్ చేయాలని డిఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ ఆదేశించారు.. అవసరమైన యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేయాలని ఆదేశించారు, టీబి, ఎన్సిడి, డయాబెటిక్ హైపర్ టెన్షన్, తక్కువగా ఉన్నటువంటి పీహెచ్సిల వారీగా ఎంఓలను రివ్యూ చేసి పర్ఫార్మెన్స్ ఇంప్రూవ్ చేయాలని ఆయన సూచించారు.. ప్రతి పీహెచ్సిలు, సబ్ సెంటర్‌లు, అంగన్వాడి కేంద్రాలలో, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు..

పీహెచ్సి ల్యాండ్స్, సబ్ సెంటర్ లాండ్స్‌కు తప్పనిసరి రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించారు.. ప్రతి పిహెచ్సి బయో మెడికల్ వేస్ట్‌కు అనుసంధానమై ఉండాలని అన్నారు.. గడువు ముగిసిన మందులను ఎప్పటికప్పుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు..

### 24/7 ఆసుపత్రిలో ఇద్దరు డాక్టర్‌లు అందుబాటులో ఉండాలి..

అటవీప్రాంతం అయినందున ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందించే దిశగా, ఆస్పత్రులలో ఇద్దరు డాక్టర్లు విధుల్లో ఉండాలని, అందుకు కావలసిన ఏర్పాట్లను చూడాలని డాక్టర్ మధుసూదన్ ఆదేశించారు.. కన్‌స్ట్రక్షన్ ఇష్యూస్ జూస్ మీటింగ్‌లలో రేస్ చేయాలి అన్నారు.. ప్రతి పిహెచ్సిలో సబ్ సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలి అన్నారు, ప్రతి పీహెచ్సీల ఉన్నటువంటి ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స కేంద్రమని బోర్డు పెట్టాలని తెలిపారు, ఆర్ఎంపిల వివరాలు నిర్దేశించిన ఫార్మాట్‌లో ఆఫీసుకు నివేదిక అందించాలని ఆదేశించారు..


ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్, పిఓలు, డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్, ఎంఓలు, డెమో శ్రీదేవి, డిపిహెచ్.ఎన్ఓ శౌరిల్లమ్మ, సపోర్టింగ్ స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# డాన్స్ బార్లకు గ్రీన్ సిగ్నల్ : విధివిధానాలపైనే కసరత్తు

**హైదరాబాద్ పెన్ పవర్:**డాన్స్ బార్లు.. ఇప్పటి యువతకు పెద్దగా పరిచయం లేకపోవచ్చు కానీ.. 90ల కాలంలో డాన్స్ బార్లు ఒక ఊపు ఊపాయి. ఇప్పటి పబ్ లను మించి డాన్స్ బార్ల హడావిడి ఉండేది అప్పట్లో. 20ఏళ్ళ కిందట బ్యాన్ అయిన డాన్స్ బార్లు మళ్ళీ ఓపెన్ అవనున్నాయి.. ఈమేరకు మహారాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా బిల్లును కూడా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. 2005లో ప్రభుత్వం డాన్స్ బార్లపై బ్యాన్ విధించింది ప్రభుత్వం. అప్పట్లో నైట్ కల్చర్ వివాదాస్పదంగా మారడం.. డాన్స్ బార్లు మహిళల గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని వాదనలు రావడంతో ఈమేరకు నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. అయితే.. ఏళ్ళ తరబడి నిరసనలు, న్యాయ పోరాటాల తర్వాత ఎట్టకేలకు మహారాష్ట్ర ప్రభుత్వం డాన్స్ బార్లపై ఉన్న నిషేధాన్ని ఎత్తేసేందుకు సిద్ధమైంది. ఇంతకీ డాన్స్ బార్ల కథా కమామిషీ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. 2005లో, డ్యాన్స్ బార్‌లపై బ్యాన్ విధిస్తూ అప్పటి హెూం మంత్రి ఆర్ఆర్ పాటిల్ నిర్ణయం తీసుకున్నారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట సవరణను సవాలు చేయడం అప్పట్లో సంచలనంగా మారింది. ఎట్టకేలకు 2016లో హెూటళ్లు, రెస్టారెంట్లు, బార్ రూమ్ లలో అశ్లీల నృత్యాల నిషేధం, ప్రొటెక్షన్ ఆఫ్ డిగ్నిటీ ఆఫ్ విమెన్ యాక్ట్ నువు అమల్లోకి తెచ్చింది ప్రభుత్వం. రాష్ట్ర చట్ట సవరణలను సవాలు చేసిన తర్వాత కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, వరుసగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు 90లు మరియు 2000ల ప్రారంభంలో చాలా వివాదాస్పదంగా మారిన ఈ ఆఫ్టర్-అవర్ సంస్కృతిని అనుమతించడానికి నిరాకరించాయి. ఆ తర్వాత రాష్ట్రం 2016లో హెూటళ్లు, రెస్టారెంట్లు మరియు బార్ రూమ్‌లలో అశ్లీల నృత్యాల నిషేధం మరియు మహిళల గౌరవ పరిరక్షణ చట్టాన్ని అమలులోకి తెచ్చింది.

అయితే.. డాన్స్ బార్లపై నిషేధం ఎత్తివేతకు సంబంధించిన ముసాయిదా బిల్లుకు మంగళవారం ( ఫిబ్రవరి 18, 2025 ) రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలపాల్సి ఉండగా.. కొన్ని మార్పుల కోసం వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఈ బిల్లు ద్వారా కేవలం డాన్స్ బార్లపై నిషేధం ఎత్తివేయడమే కాకుండా.. డాన్స్ బార్లు మిడిల్ క్లాస్ లైఫ్ స్టైల్ ను ప్రభావితం చేయకుండా ఉండేలా విధివిధానాలు రూపొందించటమే ఈ బిల్లు లక్ష్యమని మహారాష్ట్ర ప్రభుత్వం తెలిపింది





# అత్యంత విషమంగా పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్యం.. సహాయకులతో ఏం చెప్పారంటే..





**హైదరాబాద్ పెన్ పవర్:** క్రైస్తవ ఆధ్యాత్మిక గురువు పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్యం అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. శ్వాసకోశ సంబంధిత మైక్రోబయిల్ ఇన్ఫెక్షన్ కారణంగా తీవ్ర అనారోగ్యంతో గత శుక్రవారం ( ఫిబ్రవరి 14 ) ఆసుపత్రిలో చేరారు పోప్. 88 ఏళ్ళ పోప్ రెండు ఊపిరితిత్తులకు నిమోనియా సోకినట్లు నిర్ధారించారు డాక్టర్లు. పోప్ ఆరోగ్యం నిలకడగా ఉందని వాటికన్ వర్గాలు చెబుతున్నప్పటికీ పోప్ ఆరోగ్యం అత్యంత విషమంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. నిమోనియాతో పోరాటంలో తాను గెలవలేనని పోప్ తన సహాయకులతో చెప్పినట్లు ఆ వార్త సారాంశం. నిమోనియా నుండి రికవర్ అవ్వలేనని.. తాను ఎక్కువ కాలం బతకనని పోప్ తన సహాయకులతో అన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పోప్ వారసుడి ఎంపిక కోసం సన్నాహాలు కూడా మద్దలైనట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా పోప్ ఆరోగ్యం నిలకడగా ఉందని.. మంగళవారం ( ఫిబ్రవరి 18 ) రాత్రి ప్రశాంతంగా నిద్రపోయారని.. బుధవారం ( ఫిబ్రవరి 19 ) ఉదయం బ్రేక్ ఫాస్ట్ కూడా చేసినట్లు వాటికన్ వర్గాలు వెల్లడించాయి. పోప్ నిమోనియాతో పాటు ఆస్తమాటిక్ బ్రాంకైటిస్ తో కూడా బాధపడుతున్నారని.. దీనికి యాంటిబయాటిక్ ట్రీట్మెంట్ అవసరమని డాక్టర్లు తెలిపారు. పలు రకాల వైరస్ లు, బ్యాక్టీరియాల వల్ల ఇన్ఫెక్షన్ సోకడంతో పోప్ రికవర్ అవ్వడం ఇబ్బందిగా మారిందని డాక్టర్లు తెలిపారు.

# చిలుకూరు ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి బాధాకరం: జగన్



**హైదరాబాద్ పెన్ పవర్:** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ కుటుంబంపై దాడిని ఖండించారు వైసీపీ అధినేత జగన్. ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్న రంగరాజన్ గారి కుటుంబంపై దాడి బాధాకరమన్నారు జగన్. రంగరాజన్ ను ఫోన్లో పరామర్శించిన జగన్ ఈమేరకు వ్యాఖ్యలు చేశారు. రంగరాజన్ పై దాడి ఘటన వివరాలు ఆరా తీసిన జగన్ ఆయన యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. ఫిబ్రవరి 9న రంగరాజన్ పై జరిగిన దాడి సంచలనం రేపిన సంగతి తెలిసిందే. రంగరాజన్ ఇంటికి వెళ్లిన వీర రాఘవరెడ్డి గ్యాంగ్ ఆయనపై దాడికి పాల్పడ్డారు. అడ్డొచ్చిన ఆయన కుమారుడిపై కూడా దాడికి పాల్పడ్డారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవ రెడ్డితోపాటు ఆయన అనుచరులను అరెస్ట్ చేశారు పోలీసులు. అనుచరులతో కలిసి రంగరాజన్ ఇంటికి వెళ్లిన వీర రాఘవ రెడ్డి.. తనకు చందా ఇవ్వాలని.. ఆర్మీకి సపోర్ట్ చేయాలని రంగరాజన్ పై ఒత్తిడి తెచ్చారు. అందుకు రంగరాజన్ నిరాకరించగా దాడికి పాల్పడ్డారు వీర రాఘవరెడ్డి గ్యాంగ్. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది ఈ ఘటన. రాజకీయ ప్రముఖులు, హిందూ ధార్మిక సంస్థలు రంగరాజన్ కు మద్దతుగా నిలిచాయి.

# ఖతర్ గోల్డెన్ ప్యాలెస్ వైభవం చూడతరమా...!



**హైదరాబాద్ పెన్ పవర్:** మెడలో ఓ బంగారు గొలుసు... చేతికి ఓ ఉంగరం ఉంటేనే ఎంతో దర్జాగా ఫీలవుతాం. మరి... ఉంటున్న ఇల్లే స్వర్ణమయమైతే? కప్ బోర్డులు, షాండ్లియర్లు తదితర ఇంటీరియర్ అంతా బంగారు తాపడంతో కూడుకున్నదైతే? ఆ నివాసం ఏ స్థాయిలో మెరిసిపోతుందో ఊహించండి. ఇదంతా ఖతర్ పాలకుడు తమీమ్ బిన్ హమద్ అల్‌థానీ గురించే. ఖతర్ రాజు అయిన తమీమ్ బిన్ రెండు రోజుల పర్యటన కోసం సోమవారం భారత్‌కు విచ్చేశారు. ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ఆయన ఆస్తిపాస్తుల గురించి ఇప్పుడు చర్చ నడుస్తోంది. ఖతర్ పాలకులు అల్‌థానీ వంశం ఆస్తుల విలువ 335 బిలియన్ డాలర్లు. షేక్ తమీమ్ వద్దే 2 బిలియన్ డాలర్ల ఆస్తిపాస్తులున్నాయి. దోహా రాయల్ ప్యాలెస్‌లో తమీమ్ ఫ్యామిలీ ఉంటోంది. ఈ ప్యాలెస్ ఇంటీరియర్‌లో ప్రతీది పసిడి తాపడంతో కూడినదే. అందుకే ఈ ప్యాలెస్‌ను గోల్డెన్ ప్యాలెస్ అంటారు. ఈ రాజ ప్రసాదంలో 15 విశాలమైన గదులున్నాయి. ప్రాంగణంలో 500 కార్లను నిలిపేంత విశాలమైన పార్కింగ్ స్థలం ఉంది. తమీమ్ కుటుంబానికి లండన్‌లో 17 పడక గదులతో కూడిన భారీ భవనం, ప్యారిస్, న్యూయార్క్‌లలో మ్యాన్షన్లు ఉన్నాయి. రాజ కుటుంబం ప్రయాణాల కోసం ప్రత్యేకంగా 400 మిలియన్ డాలర్ల విలువైన విలాసవంతమైన నౌక, ఏకంగా 14 విమానాలు ఉన్నాయి. లగ్జరీ కార్లకు అయితే లెక్కే లేదు. వీటన్నింటిలోనూ తమీమ్ బిన్ కుటుంబసభ్యులు, సన్నిహితులు, ఉన్నత అధికార వర్గాలు మాత్రమే ప్రయాణిస్తుంటారు. అన్నట్టు.. ఖతర్ ఏర్పడ్డప్పటి నుంచి తమీమ్ బిన్ హమద్ అల్‌థానీ కుటుంబమే ఆ దేశాన్ని పాలిస్తోంది. 2013 నుంచి ఖతర్‌ను తమీమ్ బిన్ ఏలుతున్నారు. భారత పర్యటనకు వచ్చిన తమీమ్‌కు ప్రధాని మోదీ స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి మరీ స్వాగతం పలికారు.

# పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లోకి ఆగంతుకుడు

- టాస్క్ ఫోర్స్ సిబ్బందినంటూ నాటకం
- సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్ నిర్వహిస్తున్న సమయంలోనే రాకపోకలు
- మొన్న సెక్రటేరియట్ లో... నేడు కమాండ్ కంట్రోల్ లో భద్రతా వైఫల్యం




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నకిలీ ఉద్యోగి రాకపోకలు సాగించిన విషయం వెలుగులోకి వచ్చింది. టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ ను అంటూ దర్జాగా లోపలికి వెళ్లినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తున్న సమయంలో ఏకంగా మూడుసార్లు రాకపోకలు సాగించడం భద్రతా వైఫల్యాన్ని బయటపెడుతోంది. తాను పోలీస్ డిపార్ట్ మెంట్ మనిషినని ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ను నమ్మించేందుకు ఆగంతుకుడు ఇలా కమాండ్ కంట్రోల్ సెంటర్ లోకి రాకపోకలు సాగించినట్లు సమాచారం. అత్యంత భద్రత ఉండే కమాండ్ కంట్రోల్ సెంటర్ లోకి వెళ్లి వస్తుండడంతో అతడిని నమ్మి రూ.2.82 లక్షలు మోసపోయానని సదరు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ వాపోతున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం... కూకట్ పల్లిలో నివాసం ఉంటున్న జ్ఞానసాయి ప్రసాద్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. ఇటీవల ఓ వ్యక్తి టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ హరిజన గోవర్ధన్ అంటూ జ్ఞానసాయి ప్రసాద్ తో పరిచయం పెంచుకున్నాడు. హోటల్ వ్యాపారంలో భారీగా లాభాలు వస్తాయని, భాగస్వామ్యంతో బిజినెస్ ప్రారంభిద్దామని నమ్మబలికాడు. తనపై నమ్మకం కలిగేందుకు మంగళవారం నాడు జ్ఞానసాయి ప్రసాద్ ను పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్దకు తీసుకొచ్చాడు. దానికి ఎదురుగా ఉన్న నీలోఫర్ కేఫ్ లో కూర్చోబెట్టి బిజినెస్ గురించి మాట్లాడాడు. మధ్యమధ్యలో ఫోన్ మాట్లాడినట్లు నటించి కమాండ్ కంట్రోల్ సెంటర్ లోకి వెళ్లివచ్చాడు. ఒకటికి మూడుసార్లు ఇలా వెళ్లిరావడంతో జ్ఞానసాయి ప్రసాద్ కు అతడిపై నమ్మకం కుదిరింది. ఆ పై పెట్టుబడిగా రూ.2.82 లక్షలు నిందితుడికి ఇచ్చాడు. అసలు విషయం తెలిశాక బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా, ఇటీవల తెలంగాణ సెక్రటేరియట్ లో నకిలీ ఉద్యోగులు పట్టుబడిన సంగతి తెలిసిందే.

# ప్రచండ వేగంతో భూమి వైపు దూసుకు వస్తున్న గ్రహశకలం.. ముప్పు రోజురోజుకూ పెరుగుతోందంటున్న నాసా



**హైదరాబాద్ పెన్ పవర్:**అంతరిక్షంలో ఓ భారీ గ్రహశకలం భూమివైపు దూసుకొస్తోందని నాసా శాస్త్రవేత్తలు వెల్లడించారు. 2023 డిసెంబర్ లోనే ఈ గ్రహ శకలాన్ని గుర్తించామని, దీనిని 2024 వైఆర్4 గా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఈ గ్రహశకలం భూమిని తాకే అవకాశం కేవలం 1 శాతమే ఉందని తొలుత అంచనా వేసిన శాస్త్రవేత్తలు.. తాజాగా ఈ ముప్పు రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 40 మీటర్ల నుంచి 90 మీటర్ల పరిమాణంలో ఉన్న ఈ ఆస్టరాయిడ్ 2032 డిసెంబర్ 22 న భూమిని తాకొచ్చని చెబుతున్నారు. ఈ ఏడాది జనవరి 29న మరోసారి 2024 వైఆర్ 4 కదలికలను పరిశీలించగా భూమిని తాకే ప్రమాదం కేవలం 1 శాతం ఉందని తేలిందన్నారు. అయితే, ఈ నెలలో జరిపిన పరిశోధనలో ఈ ముప్పు 3.2 శాతానికి పెరిగిందని తెలిపారు.

భారీ పరిమాణంలో ఉన్న ఈ గ్రహశకలం దాదాపు గంటకు 40 వేల మైళ్ల వేగంతో భూమి వైపు దూసుకు వస్తోందని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. ఒకవేళ ఈ గ్రహశకలం భూమిని ఢీ కొట్టకపోయినా, వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత పేలిపోయినా కూడా ప్రభావం భారీగానే ఉంటుందని చెప్పారు. హిరోషిమాపై వేసిన అణుబాంబుతో పోలిస్తే 500 రెట్లు అధిక ప్రభావం ఉంటుందని అంచనా వేశారు. గ్రహ శకలం మార్గాన్ని పరిశీలించగా.. ఇది నేరుగా పసిఫిక్ సముద్రంలో లేదా నార్తరన్ సౌత్ అమెరికా, అట్లాంటిక్ సముద్రం, ఆఫ్రికా, అరేబియన్ సముద్రం, దక్షిణాసియాలలో ఏదో ఒకచోట పడుతుందని గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. ఇక ఈ 2024 వైఆర్ 4 గ్రహశకలం భూమిని తాకే ముప్పు ప్రస్తుతానికి 2.8 శాతం ఉందని యురోపియన్ స్పేస్ ఏజెన్సీ వెల్లడించింది. ఈ గ్రహశకలం భూమిని తాకుతుందా లేక గాలిలోనే పేలిపోతుందా అనే విషయంపై స్పష్టత లేదని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. అవసరమైతే గ్రహశకలాన్ని అడ్డుకుని మధ్యలోనే పేల్చివేసేందుకు తగిన సమయం ఉందని చెప్పారు. 2022 లో నాసా అభివృద్ధి చేసిన డిమాన్ స్ట్రేటెడ్ ఆస్టరాయిడ్ డిఫ్లెక్షన్ టెక్నాలజీ (డార్ట్) తో ఈ గ్రహశకలాన్ని దారి మళ్లించవచ్చని కూడా పేర్కొన్నారు.

# 14 ఏళ్ల బాలుడి ఘాతుకం.. దొంగతనం ఎందుకు చేశావ్? అని మందలించినందుకు తండ్రినే చంపేశాడు!

తండ్రి జేబులోంచి డబ్బులు తీసిన కుమారుడు

గదిలో ఉన్న తండ్రికి నిప్పంటించి.. బయట నుంచి గడియ పెట్టిన తనయుడు

హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఘోరం




**హైదరాబాద్ పెన్ పవర్:**దొంగతనం ఎందుకు చేశావ్? అని మైనర్ అయిన కుమారుడిని ప్రశ్నించి.. కాస్త మందలించడమే ఆ తండ్రి చేసిన పాపమైంది! కోపం పెంచుకున్న ఆ కుమారుడు ఏకంగా కన్నతండ్రి ప్రాణాలు తీసేందుకు పథకం వేశాడు. ఇంట్లోని ఓ గదిలో నిద్రిస్తున్న తండ్రికి నిప్పు పెట్టాడు. మంటలకు తాళలేక బాధితుడు బయటకు వచ్చేందుకు ప్రయత్నించగా .. అందుకు వీల్లేకుండా ఆ గదికి బయట నుంచి తలుపులు బిగించాడా కుమారుడు. దీంతో ఆ గదిలోనే ఆ తండ్రి సజీవదహనమయ్యాడు.

ఈ హృదయ విదారకమైన ఘటన హర్యానాలోని ఫరీదాబాద్ లో జరిగింది. మృతుడు 55 ఏళ్ల ఆలం అన్సారీ. నిందితుడు 14 ఏళ్ల అతడి కుమారుడు. ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో అన్సారీ, అతడి 14 ఏళ్ల కుమారుడు అద్దెకు ఉంటున్నారు. మంగళవారం తన షర్టు జేబులోంచి డబ్బులు తీయడంతో కుమారుడిని అన్సారీ తిట్టాడు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత 1:30 గంటలకు గదిలోంచి అరుపులు వినిపించడంతో స్థానికులు వెళ్లి చూసేసరికే అతడు ప్రాణాలు విడిచాడు. స్థానికులు చూస్తుండగానే ఆ కుమారుడు ఇంటి గోడ దూకి పారిపోయాడు. కొద్దిసేపటికే బాలుడిని పోలీసులు అరెస్టు చేశారు.

# ఎటిఎం కార్డ్ సైజులో కొత్త రేషన్ కార్డు?



**హైదరాబాద్ పెన్ పవర్::**రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులపై వేగం పెంచింది. అందులో భాగంగా కొత్త రేషన్ కార్డులు ఎలా ఉండాలి, డిజైన్లు, రేషన్ కార్డులపై ఫ్యామిలీ ఫొటోలు ఉండాలా? వద్దా అనే వాటిపై సిఎం రేవంత్ రెడ్డితో అధికారులు చర్చిస్తున్నారు. ఒకవేళ కుటుంబసభ్యుల ఫొటోలు లేకపోయినా కుటుంబ సభ్యుల పేర్లు మొత్తం ఇందులో ఉంటాయని అధికారులు పేర్కొంటు న్నారు. కార్డు వెనుకవైపు అడ్రస్, రేషన్ షాపు నెంబర్, ఇతర వివరాలు కూడా ఉంటాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. తమిళనాడు, కేరళ లాంటి తదితర రాష్ట్రాల్లో రేషన్ కార్డు తరహాలో ప్రభుత్వం ఇక్కడ రేషన్‌కార్డు తీసుకురాబోతున్నట్లుగా సమాచారం. ఈ నేపథ్యంలోనే పాత కార్డుల్లా కాకుండా స్మార్ట్ కార్డు రూపంలో ఏటిఎం కార్డు సైజులో అందజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టుగా తెలిసింది. ఈ మేరకు కార్డుల డిజైన్‌ను అధికారులు రెడీ చేస్తున్నారు. ఒకవైపు సిఎం ఫొటో, మరోవైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఫొటో, మధ్యలో ప్రభుత్వ లోగో ఉంటుందని అధికారికవర్గాల సమాచారం. ఇప్పటికే పలు రేషన్ కార్డు డిజైన్లను అధికారులు సిఎంకు చూపించారు. అయితే, ముందుగా లక్ష కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి కోసం షార్ట్ టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రజాపాలన, గ్రామసభలు, మీసేవ, కులగణనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. ముందుగా కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిఎం ఆదేశించిన నేపథ్యంలోనే అధికారులు ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# పాస్‌పొర్ట్ రెన్యువల్ చేయించుకున్న మాజీ సిఎం కెసిఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:** అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత మాజీ ముఖ్యమంత్రి, భారాస అధినేత కెసిఆర్ అంతగా బయట కనిపించడం లేదు. పార్టీ కార్యకలాపాలన్ని ఆయన తన ఇంటి నుంచే నిర్వహిస్తున్నారు. అయితే తాజా కెసిఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్టు ఆఫీస్‌లో కనిపించారు. తన పాస్‌పొర్ట్ గడువు తేదీ ముగియడంతో ఆయన దాన్ని రెన్యువల్ చేయించుకున్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి ఆయన తెలంగాణ భవన్‌కు వెళ్లారు. దాదాపు 7 నెలల విరామం తర్వాత కెసిఆర్ తెలంగాణ భవన్‌కు వెళ్లడం విశేషం. ఇందుకు కారణం లేకుండా పోలేదు. కొన్నిరోజుల్లో భారాస రజతోత్సవ వేడుకలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయన పార్టీ భవిష్యత్ కార్యాచరణపై నేతకు దిశానిర్ధేశం చేసారు.. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై, పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ఒత్తిడి తెచ్చేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను ఆయన పార్టీ నేతలకు బోధించారు.

## భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి శివాజీ

హైదరాబాద్ పెన్ పవర్::భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికిచాటి చెప్పిన గొప్ప వ్యక్తి శివాజీ అని పలువురు వక్తలు అన్నారు. బుధవారం యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బహుజన మరాఠా చక్రవర్తి భారతదేశం ప్రజాస్వామ్య దేశం అని సామాజికవర్గాలకు సమాన వాటా చాలు కల్పించినప్పుడే ఏమైనా ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని తెలిపారు. చత్రపతిశివాజీ మహారాజ్ బహుజన చక్రవర్తి అని అన్నారు.పరమత సహనం పాటించి పట్ల గౌరవంతో వివరించివ్యవహరించి ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు అని తెలిపారు. కుల మతాలకు అతీతమైన గొప్ప వ్యక్తిని మాతృభూమి సేవకై దేశ సేవలను ప్రామాణికంగా తీసుకొని తన మంత్రి పదవులను వివిధ కులాలు వివిధ మతాల వారికి కేటాయించి కులమతాలను సమానంగా చూశారనిఅన్నారు. శివాజీ మహారాజ్ మసీదులకు, చర్చ్ లకు ఎలాంటి నష్టం కలిగించలేదని, ఖురాన్, బైబిల్ లను ఆదరించారని, ఆయన సైన్యంలో సిద్దీ ఇబ్రాహీం, దౌలత్ ఖాన్, మదారి మెహతర్ వంటి ముస్లిం అధికారులకు ఉన్నత స్థానం ఇచ్చారన్నారు. ముస్లిం యేతర మహిళలతో పాటు ముస్లిం మహిళలకు పూర్తి రక్షణ కల్పించి, వారిపై అన్యాయం జరగకుండా నిషేధాజ్ఞలు అమలు చేశారని వివరించారు.శివాజీ మహారాజ్ హిందూ-ముస్లిం ఐక్యతకు గొప్ప చిహ్నం అని ఆయన యుద్ధాలు మతాల మధ్య ఘర్షణ కోసం కాదని, అన్యాయాన్ని ఎదుర్కొనే ఉద్దేశ్యంతో జరిగాయని స్పష్టం చేశారు.శివాజీ భవానిదేవి భక్తుడు మాత్రమే కాకుండా, అన్ని మతాలను సమానంగా చూసేవాడని, ఆయన కాలంలో హిందువుల ఆలయాలతో పాటు మసీదులు కూడా నిర్మించబడ్డాయిని, శివాజీ సైన్యంలో ముస్లింలు కీలక బాధ్యతలు నిర్వహించా రన్నారు.విదేశీ కుట్రలు సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడి భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ఎత్తి చాటిన మహనీయుడు చత్రపతిశివాజీ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్,సిపిఐ నాయకులు చేన్న విశ్వనాథం,యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్, ఇలియాస్ ఖాన్,నజీర్ ఖాన్, మహమ్మద్ నసీర్ యూనుస్ ఖాన్, షేక్ వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి సంగమంలో నీరు పవిత్రస్నానం చేసేందుకు అన్ని విధాలుగా అనుగుణం ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

లక్నో ఫిబ్రవరి 19 పెన్ పవర్:

: ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళలో భాగంగా త్రివేణి సంగమంలోని నీరు కలుషితమైనది వచ్చిన వదంతులపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. సంగమంలోని నీరు పవిత్రస్నానం చేసేందుకు అన్ని విధాలుగా అనుగుణంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.త్రివేణి సంగమంలో నీళ్లు మురికిగా ఉన్నాయని.. వచ్చిన వార్తలపై ఆయన అసెంబ్లీ వేదికగా స్పందించారు. ఈ మహాకుంభ మేళకు భక్తులు రాకుండా చేసేందుకే ఇలాంటివి పుట్టిస్తున్నారని ఆయన అన్నారు. 'సంగం పరిసర ప్రాంతాల్లోని అన్ని పైపులు, డ్రెయిన్‌లకు టేప్‌లు వేసి శుద్ధి చేసిన తర్వాతే నీటిని విడుదల చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ కాలుష్య నివారణ బోర్డు నిరంతరం నీళ్ల శుద్ధిని పర్యవేక్షిస్తుంది. నివేదికల ప్రకారం నీటి యొక్క బిఒడి 3 కంటే తక్కువగా ఉంది. మరియు ఆక్సిజన్ శాతం 8-9 వరకూ ఉంది. కాబట్టి ఈ నీళ్లు స్నానం చేయడానికే కాదు.. ఆచమనం చేసుకుందుకు కూడా పనికి వస్తాయి' అని యోగి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి పోయే కాలం వచ్చింది



అదిలాబాద్, ఫిబ్రవరి 19, పెన్ పవర్:

కాంగ్రెస్ ప్రభుత్వ దాదాగిరి ఇంకో 5, 6 నెలలే అని, ఆ తరువాత తెలంగాణలో మీ ప్రభుత్వం ఉంటదో, ఊడతదో మీకే తెల్వదు. ఆ తరువాత అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వస్తే అడ్డగోలుగా వ్యవహరించిన వాళ్ల సంగతి చూస్తామని ఘాటు? వ్యాఖ్యలు చేశారు. మంచిర్యాల పట్టణంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రఘు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు.ఫిబ్రవరి 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఉద్యోగులు, పట్టభద్రులు, టీచర్లంతా ఎదురు చూస్తున్నారు. ఏ సర్వే చూసినా 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలుపు ఖాయమని స్పష్టం చేస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం, భరోసా ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా బీజేపీ పోరాటాన్ని చూసిన, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అరాచకాలను చూసి ప్రజలు బీజేపీకి మద్దతు తెలుపుతున్నారు. ఉద్యోగులందరికీ కేంద్ర ప్రభుత్వం రూ.12.75 లక్షల ట్యాక్స్ రిబేట్ మినహాయింపు ఇచ్చింది. 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా నిధులు కేటాయించి తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోంది. కేంద్రంపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ కు నేను సవాల్ చేస్తున్నా... కేంద్ర నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా? ఇది రెఫరెండంగా తీసుకుని ఎమ్మెల్సీ ఎన్నికలకు రావాలని కాంగ్రెస్ కు సవాల్ చేశారు బండి సంజయ్. కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పరిస్థితి గందరగోళంగా మారింది. ఆయనకు ఏజెంట్లు లేరు. ప్రచారం చేసే నాయకులు లేరు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఆయనకు గెలిపించాలనే ఆలోచనే లేదు. చివరకు ఆయన సొంత కాలేజీ స్టాఫ్ ను పట్టుకుని తిరుగుతున్నడు. ఆయన గెలిస్తే ఉన్న ఉద్యోగాలు పోతాయోమోననే సొంత స్టాఫ్ భావిస్తోంది. మంచిర్యాలలో కొంత మంది దాదాగిరి చేస్తున్నరు. మహా అంటే 6 నెలలకంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉండే పరిస్థితి లేదు. అవినీతిని రాష్ట్ర ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. సీఎం వ్యాఖ్యలే నిరూపిస్తున్నాయి. కమిషన్లకు కక్కుర్తి పడుతున్నరు. ఉద్యోగుల పీఆర్సీని అమలు చేయరు. డీఏలు ఇవ్వాలని అడిగితే పైసల్లేవంటున్నరు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇయ్యకుండా సతాయిస్తున్నరు. ఆ డబ్బుల కోసం సచివాలయం చుట్టూ, మంత్రుల చుట్టూ తిరిగే దుస్థితి ఏర్పడింది. కానీ 15 శాతం కమిషన్లు ఇస్తే మాత్రం కాంట్రాక్టర్లకు అప్పటికప్పుడు బిల్లులు క్లియర్ చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉంది. 317 జీవోకు వ్యతిరేకంగా కొట్లాడింది, లాఠీదెబ్బలు తిన్నది, రక్తం చిందించింది, జైలుకు పోయింది మేం. ఆనాడు నా ఆఫీస్ లో నేను దీక్ష చేస్తుంటే... జేసీబీతో కూల్చి నన్ను అరెస్ట్ చేసి లోపలేయాలని పోలీసులను ఆదేశించిండు.. ఆనాడు మీరెటు పోయారు? పీఆర్టీయు, ఎస్టీయూ, యూటీఎఫ్, డీటీఎఫ్ సహా ఏ ఒక్క సంఘమైనా బీజేపీకి అండగా నిలిచారా? టీచర్లకు మద్దతుగా పోరాడారా? ఆనాడు రేవంత్ రెడ్డిసహా ఎవరైనా మీ పక్షాన పోరాడారా? మీకోసం పోరాడింది బీజేపీ' అని బండి సంజయ్ అన్నారు.

# 15 నెలల తరువాత ప్రజలు గుర్తుకు వచ్చారా.. కేసీఆర్?

## టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్

హైదరాబాద్ ఫిబ్రవరి 19 పెన్ పవర్:

;15 నెలల తరువాత ప్రజలు గుర్తుకు వచ్చారా అని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూటిగా ప్రశ్నించారు. బుధవారం గాంధీ భావన లో మెడియా సమావేశం లో మాట్లాడుతూ ?. అసెంబ్లీ లో ప్రజల గొంతుకగా మాట్లాడుతారని ఆశించామన్నారు. బీజేపీ పార్టీ లోపలకార ఒప్పందం తోనే ఎంఎల్సీ ఎన్నికల్లో పోటీచేయలేదన్నారు. ప్రభుత్వం ప్రాతిష్మాత్మికగా కులగణన చేస్తే కనీసం కేసీఆర్ స్పందన లేదు.. ప్రతిపక్ష నాయకుడి పాత్ర పోచించడం లో పూర్తి విఫలం అయ్యారని విమర్శించారు. కెసిఆర్ కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాజకీయ నాటకం ఆడుతున్నారని,కెసిఆర్ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బీజేపీ పార్టీ కి బి టీమ్ వ్యవరిస్తుందన్నారు. ఃభీ




భవన్ కు కెసిఆర్ వస్తే అదేదో అద్భుతం లాగా మాట్లాడుతున్నారు.. కెసిఆర్ ఎతీబ భవన్ వస్తే బూడిద కూడా రాలదు.. ? కెసిఆర్ ప్రజల విశ్వాసాలను కోల్పోయిన వ్యక్తి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంను పది ఏళ్లు స్వంత ఆస్తి లాగా వ్యరించారని దుయ్యబట్టారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కులగణన చేస్తే కేసీఆర్ స్పందన లేదు..? బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తుంది.. బీసీ ల పై కేసీఆర్ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి పక్ష నేతగా కేసీఆర్ తన భాధ్యత ను విస్మరించుకున్నారు.. × కేసీఆర్ తెలంగాణ లో వ్యాలిడిటీ అయిపోయిన టాబ్లెట్ లాంటి వారు.. ఆయన టాబ్లెట్ తెలంగాణ లో పని చేయదు. కెసిఆర్ ప్రజల కోసం సలహాలు సూచనలు ప్రభుత్వం కోరిన స్పందన లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తుంది.. వచ్చే పది ఏళ్లు కాంగ్రెస్ అధికారం లో ఉంతుందన్న ధీమా వ్యక్తం చేశారు.